ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంగ్రహం

సాధారణ పరిపాలన (ఓ.ఎమ్-II)శాఖ – సచివాలయ భవనాలు – హైదరాబాద్ లోని సచివాలయపు నార్త్ హెచ్ & సౌత్ హెచ్ బ్లాక్ లు - M/s. ఎం.ఎన్.ఆర్&కో, హైదరాబాద్ – హౌస్ కీపింగ్ సేవలను ది.21.10.2016 నుండి ది.20.08.2018 వరకు నిర్వహించినందుకు గాను – సొమ్ము విడుదల ఉత్తర్వులు – మంజూరు చేయడమైనది .

సాధారణ పరిపాలన(ఓ.ఎం.-II) శాఖ

జి.ఓ.ఆర్.టి. సంఖ్య.293 **తేది: 11-02-2019**

క్రింది వాటిని చదవండి

1) ప్రభుత్వ లేఖ నెం. 20204/ఎస్‌బి.1/2010-63,తేదీ 03.07.2012.
2) ప్రభుత్వ లేఖ నెం. 14760/ఎస్‌బి/2014-3,తేదీ 01.11.2014.
3) ప్రభుత్వ లేఖ నెం. 10858/ఎస్‌బి/2015-2,తేదీ 13.07.2015.
4) M/s. ఎం.ఎన్.ఆర్.&కో, హైదరాబాద్,వారి లేఖ తేదీ.10.01.2019.

*****

ఉత్తర్వులు

పై సూచిక (1) లో చూపిన ప్రభుత్వ లేఖ లో, M / s. ఎం.ఎన్.ఆర్.&కో, హైదరాబాద్ వారికి ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం,హైదరాబాద్ లో హౌస్ కీపింగ్ సేవలను నిర్వహించుటకు పాకేజ్-4(i.e. నార్త్ హెచ్& సౌత్ హెచ్ బ్లాక్ లు) ను మూడు సంవత్సరము లకు గాను ఆమోదించినది. పనిచేసిన కాలాన్ని నెలలో 21 వ తేదీ నుండి నడుస్తున్న నెల 20 వ తారీఖు కు ఒక నెలగా భావించి వలయును. పై సూచిక (3) లో చూపిన ప్రభుత్వ లేఖ లో హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ ను కొత్త ఏజెన్సీ ని ఏర్పాటు చేసే వరకు కొనసాగ వలసినదిగా కోరబడినది. ప్రభుత్వ ఆదేశానుసారం, M/s. ఎం.ఎన్.ఆర్&కో, హైదరాబాద్ వారు ది.20-08-2018 వరకు హౌస్ కీపింగ్ సేవలు కొనసాగించి, తరువాత నుంచి సేవలను పూర్తిగా నిలిపివేయుట జరిగినది. పై సూచిక (4)లో M/s. ఎం.ఎన్.ఆర్.&కో, హైదరాబాద్ వారు, వారికి రావలసిన సొమ్ము రూ.24,58,307/- లకు బిల్లులను సమర్పించి యున్నారు.

2. ప్రభుత్వం వారు పై విసయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, **రూ.24,32,519/- (రూ.ఇరవై నాలుగు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల పంతొమ్మిది మాత్రమే)** లను M/s. ఎం.ఎన్.ఆర్.&కో, హైదరాబాద్ వారికి హైదరాబాద్ సచివాలయం లోని నార్త్ హెచ్& సౌత్ హెచ్ బ్లాక్ ల హౌస్ కీపింగ్ సేవలను ది.21.10.2016 నుండి 20.08.2018 వరకు నిర్వహించినందుకు గాను బిల్లులను మంజూరు చేయడమైనది.

3. పేరా (2)లో ఆమోదించిన ఖర్చులు - "హెడ్.ఆఫ్.ఎకౌంటు 2052-సచివాలయ సాధారణ సర్వీసులు – 090 - సచివాలయం – ఎస్.హెచ్(04)-సాధారణ పరిపాలన శాఖ – 130- కార్యాలయ ఖర్చులు –132- ఇతర కార్యాలయ ఖర్చులు " పద్దు క్రింద ఉంచడమైనది.

4. సాధారణ పరిపాలన శాఖ (క్లెయిమ్స్-సి) వారు పేరా (2)లో ఆమోదించిన మొత్తాన్ని డ్రా చేసి, M/s. ఎం.ఎన్.ఆర్.&కో, హైదరాబాద్, ఎకౌంటు నం. 013911100000946, ఐ.ఎఫ్.ఎస్.సి.కోడ్ ఏఎన్‌డిబి0000139., ఆంధ్ర బ్యాంక్, గగన్ మహల్ రోడ్ శాఖ, కు జమచేయవలసినదిగా కోరుచున్నాము.

5. ఈ ఉత్తర్వులకు, అమలులో ఉన్న నియమాల ప్రకారం ఆర్థిక శాఖ యొక్క సమ్మతి అవసరం లేదు.

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ)

వరకు:

సాధారణ పరిపాలన(క్లెయిమ్స్ - సి) శాఖ.
ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ) వ్యక్తిగత సిబ్బంది ఆఫీసు,
M/s ఎంఎన్ఆర్& కో, హైదరాబాద్.
చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, (ఆంధ్రప్రదేశ్), విజయవాడ.
అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.
ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయం, వెలగపూడి.
ఎస్ఎఫ్/ఎస్ సి

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఓ.ఎం-II)